నేడు దేవాదుల పైప్‌లైన్ పనులు ప్రారంభం

హాజరుకానున్న ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి

మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకులు

తరిగొప్పుల, జనవరి 6: మండలంలోని కనీలకుంటలో ఈ నెల 7న దేవాదుల పైప్‌లైన్ పనుల ప్రారంభోత్సవానికి జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి హాజరుకానున్నారు. ఈ మేరకు బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పింగిళి జగన్మోహన్ రెడ్డి సోమవారం విలేకరులకు తెలిపారు. గతంలో పైపులైన్ పనులు ప్రారంభమైనా పనులు ముందుకు సాగలేదని ఆయన పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి దేవాదుల ఎత్తిపోతల పథకంలో ఫేజ్-4 లిఫ్టు పనులు పునఃప్రారంభిస్తామన్నారు. మంగళవారం మధ్యాహ్నం 2 గంటల ప్రాంతంలో ప్రారంభించే ఈ కార్యక్రమానికి మండలంలోని ఆయా గ్రామాల ప్రజలు, మాజీ ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ శ్రేణులు తరలిరావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధికార ప్రతినిధి చిలువేరు లింగం, నాయకులు జొన్నగోని సుదర్శన్‌గౌడ్, ముద్దసాని వెంకట్‌రెడ్డి, చెన్నూరి సంజీవ, భూక్యా జూంలాల్‌నాయక్, దామెర ప్రభుదాసు, సిద్దిని మహిపాల్, తాళ్లపల్లి రాజేశ్వర్‌గౌడ్, వంగ రామరాజు, బూస యాదయ్య, సుంకరి రాజయ్య, తాళ్లపల్లి పోశయ్య, ముక్కెర బుచ్చిరాజ్‌యాదవ్, బత్తిని సురేందర్, యూత్ అధ్యక్షుడు మల్యాల సుధీర్, రవీంద్రాచారి, రమేశ్, జయపాల్, కిరణ్, సోషల్‌మీడియా కన్వీనర్ కొండ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్సైపై కోర్టు ధిక్కరణ ఉత్తర్వులు నిలిపివేత

తరిగొప్పుల,జనవరి 6 : స్థానిక పోలీస్ స్టేషన్‌లో గతంలో విధులు నిర్వర్తించిన ఎస్సై నరేశ్‌యాదవ్‌పై ఇటీవల జారీ అయిన కోర్టు ధిక్కరణ కేసును హైకోర్టు సోమవారం నిలిపి వేసింది. తరిగొప్పులలో రైతులను మోసం చేసిన కేసులో నిందితుడిని గత ఎస్సై నరేశ్‌యాదవ్ అరెస్టు చేసిన విషయంలో బాధితుడి ఫిర్యాదు మేరకు ఇటీవల కోర్టు ధిక్కరణ కేసు నమోదైంది. కాగా , ఈ కేసులో సింగిల్ బెంచ్ ఇచ్చిన తీర్పుపై ఎస్సై సోమవారం హైకోర్టులో అప్పీలు చేయగా గత ఉత్తర్వులను నిలిపి వేస్తూ ఆదేశాలు చేసింది.

తూములను మరమ్మతు చేసి సాగునీరందిస్తాం

రఘునాథపల్లి, జనవరి 6: గ్రామాల్లో చెరువు తూములకు మరమ్మతులు చేసి సాగునీరు అందిస్తామని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారుజోడు రాంబాబు అన్నారు. మండలంలోని నిడిగొండ పెద్ద చెరువు తూమును సోమవారం ఆయన పరిశీలించారు. గతంలో దేవాదుల ఎత్తిపోతల పథకం ద్వారా గ్రామాల్లోని అన్ని చెరువులకు నీరు వచ్చేదన్నారు. ఇటీవల కొన్ని చెరువుల తూముల్లోకి మట్టి, చెత్త చేరడంతో కాల్వలకు నీరందడంలేదన్నారు. స్థానిక ఎమ్మెల్యే కడియం శ్రీహరి సహకారంతో మరమ్మతులు చేయించి సాగునీరందిస్తామని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు కోళ్ల రవిగౌడ్, మాజీ జడ్పీటీసీ లింగాల జగదీశ్‌చందర్‌రెడ్డి, నాయకులు లోనె శ్రవణ్‌కుమార్, లక్ష్మారెడ్డి పాల్గొన్నారు.

విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న ఆర్టీవో శ్రీనివాస్ గౌడ్

ప్రతిఒక్కరూ నిబంధనలు పాటించాలి

జనగామ చౌరస్తా, జనవరి 6 : ప్రతిఒక్కరూ రోడ్డు భద్రతా నిబంధనలను పాటించాలని జనగామ ఆర్టీవో జీవీ శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని శాన్ మారియా హైస్కూల్లో జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా విద్యార్థులకు అవగాహన కల్పించారు. శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ పిల్లలు స్కూల్ బస్సును ఎక్కే సమయంలో, దిగే సమయంలో డ్రైవర్లు జాగ్రత్తగా వ్యవహరించాలన్నారు. బైక్‌లపై పిల్లలను స్కూల్‌కు తీసుకొచ్చే తల్లిదండ్రులు హెల్మెట్ ధరించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ వెంకటేశ్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు భద్రత మాసోత్సవాలపై కళా ప్రదర్శన

రోడ్డు భద్రత మాసోత్సవాలపై తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు జిల్లా కేంద్రంలోని పోలీస్ కంట్రోల్ రూమ్ వద్ద కళా ప్రదర్శనలు నిర్వహించారు. మద్యం తాగి డ్రైవింగ్ చేయొద్దని, ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలని, మైనర్లకు వాహనాలు ఇవ్వొద్దని తల్లిదండ్రులను కోరారు. సాంస్కృతిక సారథి జిల్లా అధ్యక్షుడు గట్టగల్ల సంజీవ, టీమ్ లీడర్ పిన్నింటి రత్నం, జనగామ శంకర్, సోమయ్య, కనకరాజు, చంద్రశేఖర్, స్నప్న, చామంతి, రంజాన్‌బీ పాల్గొన్నారు.

అనుమతిలేని ఇసుక ట్రాక్టర్ సీజ్

దేవరుప్పుల, జనవరి 6: అనుమతులు లేకుండా గొల్లపల్లి వాగు నుంచి ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్‌ను సీజ్ చేసినట్లు ఎస్సై సృజన్‌కుమార్ తెలిపారు. సోమవారం మండల కేంద్రానికి చెందిన మంజు సాయికుమార్ ఇసుకను తరలిస్తున్నాడనే సమాచారంతో పోలీసులు తనిఖీ చేశారు. అనుమతులు లేకపోవడంతో ట్రాక్టర్‌ను సీజ్ చేసి, సాయికుమార్‌పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
WANTED TELECALLERS
jobs Apply Now!
★ URGENT REQUIREMENT for ICICI HDFC AXIS INDUSIND BANK'S DSA PERSONAL LOANS EXPERIENCE AND FRESHER FEMALE TELE-CALLERS SALARY+INCENTIVES JOB LOCATION: HANAMKONDA, CONTACT: +91 9398286149.
NTW-7708

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
9182777961
WARANAGAL
9182777556
JAYASHANKAR BHUPALPALLY
9182777135
MULUGU
9182777135
MAHABUBABAD
9182777557
JANGAON
9182777565

పుట్‌పాత్‌లపై వ్యాపారాలు చేయొద్దు

దేవరుప్పుల, జనవరి 6: మండల కేంద్రంలోని రహదారులపై ప్రమాదాలకు కారణమౌతున్న ప్రదేశాలను ఎస్సై సృజన్ కుమార్ సోమవారం పరిశీలించారు. బస్టాండ్ వద్ద చౌరస్తా మూల మలుపులో పండ్లు, పూల దుకాణాలు, పుట్‌పాత్‌లపై ఏర్పాటు చేసిన హోటళ్లను ఖాళీ చేయాలని నిర్వాహకులను ఆయన కోరారు. జాతీయ రహదారికి రెండు వైపులా రైలింగ్, పుట్ పాత్ ఏర్పాటుచేయగా చిరువ్యాపారాలు కొనసాగుతున్నందున వీటిని ఇక్కడి నుంచి తొలగించాలన్నారు. ప్రమాదాల నివారణకు వాహన చోదకులు సహకరించాలని ఎస్సై కోరారు.

ప్రభుత్వ పథకాలను వినియోగించుకోవాలి

జనగామ చౌరస్తా, జనవరి 6 : ప్రభుత్వ పథకాలను అర్హులైన ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కోర్టు సీనియర్ సివిల్ జడ్జి, న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి సీ విక్రమ్ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని మిషన్ కాంపౌండ్ ఏరియాలో గుడిసెల్లో నివాసం ఉంటున్న పేదలకు ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించారు. విక్రమ్ మాట్లాడుతూ ప్రతిఒక్కరూ ఆధార్, రేషన్, లేబర్ కార్డును కలిగి ఉండాలన్నారు. పిల్లలు బాల కార్మికులుగా మారకుండా చదివించాలన్నారు. ఈ కార్యక్రమంలో చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ ఎం రవీంద్ర, ప్యారా లీగల్ వాలంటీర్లు రాములు, స్వప్న, శంకర్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

దేవరుప్పులలోని జాతీయ రహదారిపై ర్యాలీ నిర్వహిస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు

కొడకండ్లలో రాస్తారోకో చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు


లింగాలఘనపురంలో నిరసన వ్యక్తం చేస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు

కాంగ్రెస్ సర్కారుపై రైతుల ఆగ్రహం

- హామీలు విస్మరించిన సీఎంపై మండిపాటు
- 'రైతుభరోసా'లో ఎకరాకు రూ.15 వేలు ఇవ్వాలి
- ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చాలి
- జిల్లా వ్యాప్త నిరసనల్లో బీఆర్ఎస్ నాయకులు

దేవరుప్పుల, జనవరి 6 : మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ సర్కారు రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా అబద్ధాలు ప్రచారం చేస్తున్నదని బీఆర్ఎస్ నాయకులు మండి పడ్డారు. అసెంబ్లీ ఎన్నికలకు ముందు 'రైతుభరోసా'లో ఎకరాకు రూ.15 వేలు ఇస్తామని చెప్పిన సీఎం రేవంత్‌రెడ్డి ఏడాది నుంచి నిధులు విడుదల చేయకపోగా, చివరికి రూ.12 వేలు మాత్రమే ఇస్తాననడంపై మండి పడ్డారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ఆదేశాల కనుగుణంగా సోమవారం మండల కేంద్రంలోని జాతీయ రహదారిపై పార్టీ శ్రేణులు ర్యాలీ చేపట్టి తెలంగాణ తల్లి చౌరస్తాలో ఠాస్తారోకో నిర్వహించారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్లకార్డులతో నిరసన తెలిపారు. రైతుభరోసాలో ఎకరాకు రూ.15 వేలు చెల్లించాలని, లేకుంటే ఆందోళన కొనసాగిస్తామని వారు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తీగల దయాకర్, నాయకులు పల్లా సుందరరాంరెడ్డి, బస్వ మల్లేశ్, ఏల సుందర్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ధరావత్ రాంసింగ్, మండల ప్రధాన కార్యదర్శి చింత రవి, నాయకులు కారుపోతుల భిక్షపతి, ఇంటి మల్లారెడ్డి, అల్లం ప్రదీప్‌రెడ్డి, కుతాటి నర్సింహులు, జోగు సోమనర్సయ్య, గండిపల్లి యాకయ్య, బస్వ వెంకన్న, మైదం జోగేశ్వర్, వంగ అర్జున్,మేడ సోమనర్సయ్య, గుగులోత్ రాజన్న, గడ్డం రాజు, గోలి ఉప్పల్‌రెడ్డి, తోట కూరి కిష్టయ్య, జేరిపోతుల సాయిలు, కారుపోతుల మల్లేశ్, జోగు సుదర్శన్, తాటిపల్లి మహేశ్, దశరథ, లొడంగి వెంకటేశ్వర్లు, తాళ్లపల్లి మహేశ్, పైండ్ల రవి, గిరి, సుధాకర్,నర్సింహులు, యూత్ నాయకులు చింత పరశురాములు, కాముని నర్సింహస్వామి, పందెనబోయిన మధు ముదిరాజ్,గణేష్, సామ్రాట్, యాకూబ్ పాషా, దూడల కొమురయ్య, మొటిక సోమయ్య, రాదారం శంకర్ పాల్గొన్నారు.

రఘునాథపల్లిలో రాస్తారోకో నిర్వహిస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు

కొండాపూర్ క్రాస్ వద్ద నాయకులను అరెస్టు చేస్తున్న పోలీసులు

లింగాలఘనపురంలో..

లింగాలఘనపురం : రైతుభరోసా పేరుతో అన్నదాతలను మోసం చేసిన సీఎం రేవంత్‌రెడ్డి వైఖరిని నిరసిస్తూ మండల కేంద్రంలో బీఆర్ఎస్ నాయకులు ఆందోళన నిర్వహించారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, స్టేషన్‌ఘన్‌పూర్ మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య ఆదేశాల మేరకు స్థానిక అంబేద్కర్ విగ్రహం ఎదుట నిరసన చేపట్టారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బస్వగాని శ్రీనివాస్‌గౌడ్, కొమురవెల్లి దేవస్థాన మాజీ అధ్యక్షుడు సేవెల్లి సంపత్, మాజీ వైస్ ఎంపీపీ చౌదరపెల్లి శేఖర్, నాయకులు ఏదునూరి వీరన్న, కేమిడి యాదగిరి, చౌదరపెల్లి శ్వేతాపూర్ణచందర్, సోంరెడ్డి, ఉడుగుల భాగ్యలక్ష్మి, కరుణాకర్, కేమిడి వెంకటేశ్, ఎడ్ల రాజు, నాగిడి నర్సిరెడ్డి, భిక్షపతి, గట్టగల్ల శ్రీహరి, సంగి పాపన్న పాల్గొన్నారు.

రఘునాథపల్లిలో..

రఘునాథపల్లి : రైతుభరోసాలో ఎకరానికి రూ.15 వేలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ కార్యకర్తలు మండల కేంద్రంలో రాస్తారోకో నిర్వహించారు. అంతకు ముందు భారత రాజ్యాంగ నిర్మాత బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. బీఆర్ఎస్ మండల ఇన్‌చార్జి, మాజీ ఎంపీపీ కుమార్ గౌడ్ మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ ఇచ్చిన హామీలు నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ముపిసట్ల విజయ్‌కు మార్, మండల ఇన్‌చార్జి వై కుమార్ గౌడ్, యూత్ మండల అధ్యక్షుడు దుబ్బాక హరీశ్, నాయకులు కొర్ర రాజేందర్, గవ్వాని నాగేశ్వర్‌రావు, ముక్క పరశురాములు, గుండె జోసఫ్, జిట్టె వీరస్వామి, రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పాలకుర్తిలో..

పాలకుర్తి : ప్రజాపాలన పేర సీఎం రేవంత్ రెడ్డి అన్నివర్గాల ప్రజలను దగా చేస్తున్నారని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పసునూరి నవీన్ అన్నారు. మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు మండల కేంద్రంలో బీఆర్ఎస్ శ్రేణులతో రాస్తారోకో నిర్వహించారు. రైతుభరోసా పథకంలో ఎకరానికి రూ.15 వేలు ఇస్తామని చెప్పిన రేవంత్‌రెడ్డి రూ.12 వేలకు తగ్గించడాన్ని ఆయన విమర్శించారు. ఈ కార్యక్రమంలో ఎఫ్ఎస్‌సీఎస్ బ్యాంక్ చైర్మన్ బొబ్బల ఆశోక్‌రెడ్డి, వైస్ చైర్మన్ కారుపోతుల వేణు, బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి మాచర్ల ఎల్లయ్య, నాయకులు పుస్కూరి కళింగరావు, ఎండీ నాసర్, కారుపోతుల వెంకటయ్య, పుస్కూరి రాజేశ్వర్‌రావు, నకీర్త యాకయ్య, గడ్డం కిరణ్, బానోత్ మహేందర్, లకావత్ వెంకట్, లకావత్ సురేశ్, మాటూరి యాకయ్య, కత్తి సైదులు, జలగం ఆంజయ్య, ఒంటెల మహేందర్‌రెడ్డి, ఇంతల కృష్ణమూర్తి, దిండిగాల్ల వెంకన్న, దార శంకరయ్య, ధరావత్ యాకూబ్‌నాయక్ పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నాయకుల ముందుస్తు అరెస్ట్

జఫర్‌గఢ్‌లో నాయకులను అరెస్ట్ చేసిన పోలీసులు

జఫర్‌గఢ్, జనవరి 6 : ఎన్నికలకు ముందు రైతులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని కోరుతూ మండల కేంద్రంలో సోమవారం బీఆర్ఎస్ నాయకులు ధర్నా నిర్వహిస్తుండగా పోలీసులు అరెస్ట్ చేశారు. స్టేషన్ ఘన్‌పూర్ మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య పిలుపు మేరకు ఆందోళన కొనసాగిస్తుండగా అడ్డుకున్నారు. అనంతరం బీఆర్ఎస్ నాయకులను అరెస్ట్ చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. సీఎం రేవంత్ రెడ్డి రైతువ్యతిరేక విధానాలపై బీఆర్ఎస్ నాయకులు మండిపడ్డారు. హామీలు అమలు చేసే వరకూ పోరాడుతామన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు పల్లెపాడు జయపాల్ రెడ్డి, నాయకులు సింగారం శ్రీధర్, నరేశ్‌గౌడ్, కడారి శంకర్ పాల్గొన్నారు.

చిల్పూరులో..

చిల్పూరు : మండలంలోని కొండాపూర్ క్రాస్ వద్ద బీఆర్ఎస్ నాయకులను పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు. స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి వివిధ అభివృద్ధి పనులకు కొండాపూర్‌కు వస్తు న్న నేపథ్యంలో నిరసన తెలిపేందుకు వస్తున్న నాయకులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను అవమానించేలా ఇటీవల ఆరోపణలు చేసిన కడియం శ్రీహరి వెంటనే క్షమాపణలు చెప్పాలని నాయకులు డిమాండ్ చేశారు. అరెస్టయిన వారిలో బీఆర్ఎస్ జిల్లా నాయకులు జనగామ యాదగిరి, కేశిరెడ్డి రాకేశ్‌రెడ్డి, ద్రాక్షపల్లి వర ప్రసాద్, రంగు రవి, ఎండీ యాకుబ్ పాషా, మాజీ ఎంపీటీసీ ఎడ్ల శ్రీనివాస్, ఎడ్ల రాజేశ్, వెంకటస్వామి, అసద్‌పాషా ఉన్నారు.

పంట రుణంమాఫీ కాలే.. బోనస్ పడలే

దేవరుప్పుల : కొత్త ప్రభుత్వం ఇంత మోసం చేస్తదనుకోలె.. నాకు పంట రుణం మాఫీ కాలే. నా ఒడ్లకు బోనస్ పైసలు పడలే.. బ్యాంకుల రెండు లక్షల పైన అప్పు ఉంది. బ్యాంకు మేనేజర్ రుణ మాఫీ కోసం రెన్యూవల్ చేసుకోలంటె రూ. 1.3 లక్షలు బైట మిత్తికి తెచ్చి కట్టిన. మాఫీ జాడ లేదు. కొనుగోలు కేంద్రంల 34 బస్తాల సన్న వడ్లు అమ్మిన. ఇప్పటికీ బోనస్ పైసల్ పడలే. ఆశచాలిచ్చుకునుడే అనిపిస్తుంది.

– రాదారపు శంకర్, రైతు, చౌడూరు

కొడకండ్లలో..

కొడకండ్ల : రైతుభరోసా పథకంలో ఎకరాకు రూ.15 వేలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ బీ ఆర్ ఎస్ శ్రేణులు మండల కేంద్రంలో ధర్నా నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వ వైఖరిపై మండి పడ్డారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు సిందె రామోజీ, రైతుబంధు సమితి మండల మాజీ అధ్యక్షుడు దీకొండ వెంకటేశ్వర్‌రావు, మాజీ వైస్ ఎంపీపీ మిట్టపల్లి వీర సోములు, పాలకుర్తి నియోజకవర్గ సోషల్ మీడియా కో ఆర్డినేటర్ దేశగాని సతీశ్, సీనియర్ నాయకులు బాకీ ప్రేమ్‌కుమార్, ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు మంగ్యా, మాజీ సర్పంచ్ జక్కుల విజయమ్మ, ప్రభాకర్ పాల్గొన్నారు.

సోమారపు వెంకన్నకు అవార్డు

కొడకండ్ల, జనవరి 6 : సామాజిక సేవలో భాగస్వాములైన మండల కేంద్రానికి చెందిన సోమారపు వెంకన్నకు ఆల్ ఇండియా బహుజన సాహిత్య అకాడమీ నేతృత్వంలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ స్మారక అవార్డును ప్రదానం చేశారు. సోమవారం హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో పురస్కారాన్ని అందించి సత్కరించా రు. విద్య, ఆరోగ్య సంరక్షణలో చురుగ్గా కార్యక్రమాలు నిర్వహిస్తుండగా అవార్డు అందించారని సోమారపు వెంకన్న తెలిపారు.

అవార్డు స్వీకరిస్తున్న సోమారపు వెంకన్న

పేదలకు ఇళ్ల స్థలాలు, ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని ధర్నా

కలెక్టరేట్ ఎదుట ధర్నా చేస్తున్న సీపీఎం నాయకులు

జనగామ చౌరస్తా, జనవరి 6 : అర్హులైన పేదలందరికీ ఇళ్ల స్థలాలు, ఇందిరమ్మ ఇండ్లతో పాటు గుడిసెలు వేసుకున్న వారికి పట్టాలివ్వాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు ఎండీ అబ్బాస్ డిమాండ్ చేశారు. సోమవారం కలెక్టరేట్ ఎదుట సీపీఎం ఆధ్వర్యంలో మహా ధర్నా నిర్వహించారు. అబ్బాస్ మాట్లాడుతూ జిల్లాలో ఇళ్ల స్థలాలు లేని ప్రజలు సుమారు 30 వేల వరకున్నారని తెలిపారు. కరోనాతో ఉపాధి కోల్పోయి నిత్యావసర ధరలు పెరిగి కుటుంబాలను పోషించలేని స్థితిలో అనేకమంది ఇబ్బంది పడుతున్నారని పేర్కొన్నారు. పటేల్ గూడెం, గోపాల్ నగర్, రాజవరంలో గుడిసెలు వేసుకున్న పేదలందరికీ ప్రభుత్వం పట్టాలివ్వాలని డిమాండ్ చేశారు. వెల్దండలో డబుల్ బెడ్రూం ఇళ్లు పేదలకు పంపిణీ చేయాలన్నారు. మంచుప్పుల, కళ్లెం డబుల్ బెడ్రూం ఇళ్లలో నివాసముంటున్న వారికి మౌలిక వసతులు కల్పించాలని కోరారు. పేదలకు కొత్త రేషన్ కార్డు లు, అన్ని రకాల పింఛన్లు మంజూరు చేయాలన్నారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని కలెక్టరేట్ ఏవో మన్సూరికి అందజేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా, పట్టణ కార్యదర్శులు మోకు కనకారెడ్డి, జోగు ప్రకాశ్, నాయకులు రాపర్తి రాజు, సాంబరాజు యాదగిరి, ఇర్రి అహల్య, సింగారపు రమేశ్, బొట్ల శేఖర్, సుంచు విజేందర్, వెంకటేశ్, ఉపేందర్, రమేశ్, షబానా, నరేందర్, సోమన్న, రాజు, కరుణాకర్, వెంకట్‌రెడ్డి, మహేందర్, దేవదానం, లింగం, శంకరయ్య, ఎల్ల య్య, ఆనందం, సుధాకర్, గౌసియా పాల్గొన్నారు.

ఎత్తిపోతల పథకం పనులు ప్రారంభం

చిల్పూరు, జనవరి 6 : మండలంలోని కొండాపూర్‌లోని సమ్మక్క, సారలమ్మ గద్దెల వద్ద చేపట్టిన సాగునీటి ఎత్తిపోతల పథకం పనులను సోమవారం ఎమ్మెల్యే కడియం శ్రీహరి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మల్లన్నగండి రిజర్వాయర్ ఎడమ కాలువ ద్వారా ఎత్తు ప్రాంతాలైన శ్రీపతిపల్లి, కొండాపూర్, లింగంపల్లి, మల్కాపూర్, వెంకటాద్రిపేటతో పాటు పలు గ్రామాలకు సాగునీరందించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో చిల్పూరు దేవస్థానం చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్‌రావు, స్టేషన్‌ఘన్‌పూర్ మార్కెట్ డైరెక్టర్ యశ్వంత్‌రెడ్డి, నాయకులు పోలేపల్లి రంజిత్ రెడ్డి, మల్లారెడ్డి, పసుల వెంకటేశ్, ఊరడి సతీశ్, గుర్రాల వెంకట్ రెడ్డి, నామాల మల్లేశ్, షకీల్, పొన్నం శ్రీనివాస్ పాల్గొన్నారు

క్రాంతికుమార్‌కు కేయూ డాక్టరేట్

కొడకండ్ల, జనవరి 6 : మండల కేంద్రానికి చెందిన అనంతోజు క్రాంతి కుమార్‌కు వరంగల్‌లోని కాకతీయ విశ్వవిద్యాలయం నుంచి డాక్టరేట్ అందుకున్నారు. సోమవారం క్రాంతికుమార్ విలేకరులతో మాట్లాడారు. ప్రొఫెసర్ రాజేందర్ పర్యవేక్షణలో భారతదేశంలో ఆర్థిక అక్షరాస్యత, డిజటల్ ఆర్థిక వ్యవస్థ, తెలంగాణలో ఎంపిక చేసిన నగరాలపై అధ్యయనం అనే అంశంపై పరిశోధనకుగాను పురస్కారాన్ని పొందారు. ఈ కార్యక్రమంలో బోర్డ్ ఆఫ్ స్టడీస్ చైర్మన్ ప్రొఫెసర్ రాజేందర్ కట్ల, వాణిజ్యం వ్యాపార నిర్వహణ విభాగం హెడ్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ పసునూరి అమరవేణి పాల్గొన్నారని తెలిపారు.

సాంతూరులో సామాజిక సేవలందించాలి

దేవరుప్పుల, జనవరి 6: కన్నతల్లిని, పుట్టిన ఊరును ఎన్నడూ మరవొద్దని, స్వగ్రామంలో సామాజిక సేవలందించాలని హెల్త్ అండ్ ఎడ్యుకేషనల్ ట్రస్ట్ చైర్మన్ అంబటి యాకయ్య అన్నారు. మండల కేంద్రానికి చెందిన కాముని ఉమేశ్ సీఏ స్టూడెంట్స్ నేషనల్ టాలెంట్ టెస్ట్‌లో గోల్డ్ మెడల్ సాధించిన సందర్భంగా సోమవారం ట్రస్ట్ ఆధ్వర్యంలో సత్కరించారు. అంబటి యాకయ్య మాట్లాడుతూ ట్రస్ట్ నేతృత్వంలో బ్లడ్ క్యాంపులు, వృద్ధులు, విద్యార్థులకు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. సంక్రాంతి సందర్భంగా క్రికెట్, ముగ్గుల పోటీలు ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ వైస్ చైర్మన్ పుప్పాల విష్ణు, ప్రధాన కార్యదర్శి పగిడిపల్లి సతీశ్, కోశాధికారి ఆవుల రాజు, కాంటారి హనుమంతు, కార్యదర్శి పోరండ్ల మహేందర్, బాషిపాక సుధాకర్, సభ్యులు పుప్పాల సోమేశ్వర్, దొడ్డి రమేశ్, అనంతుల శివ, పెండెం ఉపేందర్, దొంతి యాకూబ్, వన్నెకాల సోమన్న, దూడల రాజు, కాముని రాంచందర్, లక్ష్మయ్య, నల్లగొండ సమ్మయ్య, పైండ్ల సాయి, రచ్చ అజయ్ పాల్గొన్నారు.

డబుల్ బెడ్‌రూం ఇళ్లకు దరఖాస్తుల ఆహ్వానం

దేవరుప్పుల, జనవరి 6: మండలంలోని పలు గ్రామాల్లో ఇప్పటికే నిర్మించిన డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల లబ్ధిదారుల ఎంపికకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్టు తహసీల్దార్ మహిపాల్‌రెడ్డి తెలపారు. సోమవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. చినమడూరు శివారు ఎర్రకుంట తండా, ధరావత్ తండా శివారు చింతబాయి తండా, ఎస్సీ కాలనీ చినమడూరు, దేవరుప్పుల శివారు కాశవాడ, మాధాపురం, పడమటి తండా శివారు దంతాల తండా, పెదమడూరు, చినమడూరు శివారు రాజీవ్‌నగర్, రాంభోజీగూడెం,కోలుకొండ శివారు ధర్మ తండా, కామారెడ్డిగూడెం, పడమటి తండా, కోలుకొండ, రామచంద్రాపురం గ్రామాల్లో డబుల్‌బెడ్ రూమ్ ఇళ్ల నిర్మాణం పూర్తయిందన్నారు. ఇల్లు పేదలు దరఖాస్తు చేస్తే పరిశీలించి ఎంపిక చేస్తామని మహిపాల్‌రెడ్డి తెలిపారు. ఆధార్, ఓటరు, ఆహారభద్రత కార్డుల జిరాక్స్ కాపీలు జతచేసి దరఖాస్తులను గ్రామ కార్యదర్శులకు అందించాలని ఆయన సూచించారు.

కలెక్టరేట్‌లో పాముల భయం..

జనగామ చౌరస్తా, జనవరి 6 : జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్‌లో సోమవారం మధ్యాహ్నం విష పూరిత రక్తపింజర పాము ప్రత్యక్షమైంది. దీంతో 'ప్రజావాణి'లో అర్జీలు సమర్పించడానికి వచ్చిన ప్రజలు ఆందోళనకు గురయ్యారు. వివిధ పనుల నిమిత్తం కలెక్టరేట్‌కు వచ్చే వారు పచ్చటి వనంతో ఉన్న చెట్ల మధ్య సేద తీరుతున్నారు. ఈ క్రమంలో కలెక్టర